ప్రజల మాట ప్రగతి బాట

సికింద్రాబాద్ నియోజకవర్గం



జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారులకు సూచనలు చేస్తున్న మాస్టర్ ట్రైనర్స్

## ఎన్నికల నిర్వహణపై అవగాహన

సికింద్రాబాద్,అక్టోబర్ 27: సికింద్రాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన పీఓ,ఏపీఓలకు శిక్షణ తరగతులను శుక్రవారం జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించారు. దీనికి సంబంధించి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వారికి అవగాహన కల్పించారు. నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల్లో పాల్గొననున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. పీఓ,ఏపీఓలు చేయాల్సిన పనులు,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కల్పించారు. అదే విధంగా ఈవీఎం,వీవీప్యాట్స్ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటి సీలింగ్,బ్యాటరీల ఏర్పాటు లాంటి ఎన్నో రకాల అనుమానాలను నివృత్తి చేశారు. నియోజకవర్గంలో 12మంది మాస్టర్ ట్రైనర్లతో పీఓ,ఏపీఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కులకర్ణి,ఏఆర్ఓ హేమలత,పాండునాయక్,ఎలక్షన్ సెక్షన్ ఇన్‌చార్జి కే.భుజేందర్ బాబు,సూపరిండెండెంట్ రిటర్నింగ్ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిసైడింగ్ అధికారులు

### పద్మారావుగౌడ్ ముమ్మర ప్రచారం



కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నగర సంయుక్త కార్యదర్శి రాజేశ్‌గౌడ్, పార్టీ శ్రేణులు



ఎన్నికల ప్రచారంలో భాగంగా మీడియాతో మాట్లాడుతున్న పద్మారావుగౌడ్



బాగున్నావా..! దుకాణదారుతో కరచాలనం చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న పద్మారావు



సమస్యను పరిష్కరించు: స్థానిక మహిళ సమస్యను సావధానంగా వింటున్న పద్మారావు

## సమస్యలను పరిష్కరించాం.. మరోసారి ఆశీర్వదించండి

**ఆస్పత్రి నిర్మాణం తమతోనే సాధ్యమని స్పష్టీకరణ ● మాణికేశ్వరీనగర్‌లో ఇంటింటా ప్రచారం చేసిన పద్మారావు**

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 27: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ ప్రచార జోరు పెంచారు. తార్నాక డివిజన్‌లోని మాణికేశ్వరీనగర్‌లో విస్తృతంగా పర్యటించారు. నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, కార్పొరేటర్లతో కలిసి బస్తీలోని అన్ని గల్లీల్లో ఇంటింటికీ తిరుగుతూ పాదయాత్ర నిర్వహించారు. ఎన్నికల్లో తమ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. స్థానికులు హారతులు, పూలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించామని, మరో అవకాశం కల్పించి తనను గెలిపించడంతో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడంలో సహకరించాలని కోరారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎన్నో సమస్యలను పరిష్కరించామన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో సికింద్రాబాద్‌ను అగ్రస్థానంలో నిలుపుతున్నామని పేర్కొన్నారు.

మా ణికేశ్వరీ

న గ



ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్తీలో పద్మారావుకు హారతులు ఇస్తూ స్వాగతం పలుకుతున్న మహిళలు

ర్‌లో ప్రభుత్వ ఆస్పత్రిని నిర్మించాలన్న స్థానికుల అభిమతాన్ని తాము గౌరవించామని, ప్రభుత్వం నుంచి అనుమతిని పొందామని తెలిపారు. ఆసుపత్రి నిర్మాణం తమతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, లింగాని ప్రసన్నలక్ష్మి, రాసూరి సునీత, శైలజ, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆలకుంట హరి, నాయకులు కిశోర్‌కుమార్, రామేశ్వర్, కిరణ్‌కుమార్, త్రినేత్ర గౌడ్, కరాటే రాజు, నారాయణ, లింగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అవ్వా..పింఛన్ వస్తుందా..! వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న పద్మారావుగౌడ్



ప్రచారంలో భాగంగా చిన్నారిని ఎత్తుకుని లాలిస్తున్న పద్మారావు



పద్మారావుకు తిలకం దిద్దుతున్న మహిళ



చెల్లె మరువద్దు: యువతితో సరదాగా మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి



దివ్యాంగుడిని ఓటు అభ్యర్థిస్తున్న పద్మారావు, చిత్రంలో మోతె శోభన్‌రెడ్డి